నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,17 జనవరి 2025 8 పేజీలు

## ‘సూర్య’ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి ‘నిమ్మల’



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** జలవనురుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామా నాయుడు 2025 నూతన సూర్య దినపత్రిక క్యాలెండర్ను గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనుక్షణం పాటుపడే దినపత్రిక సూర్య నిష్పక్షపాతంగా వార్తను అందించడం ప్రజాసమస్యలు అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎడ్ల దుర్గాకిషోర్, ఎంపీడీవో నాగళ్ళ ఉమామహేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

### అభివృద్ధి,నిర్మాణ పనులు సకాలంలో చేసే

# బాధ్యత అధికారులదే

- గుంతల మరమ్మత్తులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలి
- జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల











**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాను అభివృద్ధిలో రాష్ట్రస్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిపేందుకు అధికారులందరూ కలిసి కట్టుగా పనిచేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రినాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం జిల్లా సమీక్షా కమిటీ సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాలశాఖా మంత్రి కొలుసు పార్థసారథి,ఎంపీ పుట్టా మహేష్ కుమార్,శాసనమండలి సభ్యులు,శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన అభివృద్ధి, నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేసి,వినియోగంలోకి తీసు రావాలన్నారు. జిల్లాలో గుంతలు మరమ్మత్తు పనులను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలనీ, రోడ్ల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌కు భూములకు అందించిన నిర్వాసితులకు సంబందించిన సమస్యల పరిష్కారానికి ఆయా గ్రామాలలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకం భూసేకరణ

- తరువాయి 2లో..



### ఎన్డీఏ ప్రభుత్వంలో మారుతున్న పల్లెసీమల

# రూపు రేఖలు

- 3 చిన్న గ్రామాల్లో ఓకే రోజు
రూ 3.30 కోట్లతో అభివృద్ధి పనులు
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళు అని, పల్లెసీమలు రూపురేఖలను మార్చి ప్రజల్లో ఆనందాన్ని చూడాలన్నదే ప్రభుత్వ ఆశయం అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం పాలకొల్లు మండలం వెలివెల, చింతపర్రు,వడ్లవానిపాలెం గ్రామాల్లో రూ. 3.30 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి రామానాయుడు శ్రీకారం చుట్టారు. మంత్రి స్వయంగా మోటరు సైకిల్ నడుపుతూ ప్రజలకు అభివాదాలు చేస్తూ,యోగ క్షేమాలను అడిగి తెలుసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామాలలో ప్రజలు అడుగడుగునా

- తరువాయి 2లో..

## ఏలూరు జిల్లాకు ప్రధాన మంత్రి అవార్డు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అత్యంత ప్రతిష్టాత్మకమైన ‘ప్రైమ్ మినిస్టర్స్ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ -2023’ ఏలూరు జిల్లాకు లభించింది. దేశంలో ఇది వార్షిక అవార్డు పథకమైనది. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లో వినూత్న పనిని గుర్తించి ఎంపిక చేస్తారు. దేశంలో 16 జిల్లాలను కేంద్రం ఎంపిక చేయగా,అందులో ఏలూరు జిల్లాకు స్థానం లభించింది. ఈ అవార్డును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లోని సంస్థలు,జిల్లాలకు అందచేస్తారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సంపూర్ణ మూల్యాంకనం చేస్తారు. తద్వారా సివిల్ సర్వెంట్లు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో కనబరచిన ఉత్తమ పనితీరును పరిశీలించిన అనంతరం ఈఅవార్డు ప్రకటిస్తారు. 2023వ సంవత్సరానికి ఈ అవార్డు ఏలూరు జిల్లాకు దక్కింది. ఏప్రిల్ 2021 నుండి

- తరువాయి 2లో..

### దశలవారీ ప్లాస్టిక్ నిర్మూలనకు

# చేయి చేయి కలుపుదాం

- తొలి దశలో క్యారీ బ్యాగులు, టీగ్లాసులు నిషేధం
- మొట్టమొదటిగా కలెక్టర్ కార్యాలయం నుండి ఆచరణ ప్రారంభం



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఒకనాటి పచ్చని పశ్చిమగోదావరిని ప్లాస్టిక్ రహిత జిల్లాగా పునర్ నిర్మించుకోవలసిన బాధ్యత మన అందరిపైన ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దశలవారి ప్లాస్టిక్ నిషేధం కార్యాచరణపై డి.ఆర్.డి.ఎ, డిపిఆర్ఓ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో నానాటికి ఇబ్బిడి ముబ్బిడిగా పెరిగిపోతున్న ప్లాస్టిక్‌ను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగం కారణంగా త్రాగునీరు, ఆహారం కలుషితమై అనేక ఆనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నామన్నారు. ఇప్పటికే ఎన్నో ప్రయత్నాలు చేసి, ప్రజలకు అవగాహన కల్పించడంలో చాలా

- తరువాయి 2లో..



## ఏలూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

- రోగులకు సేవలుతో పాటు స్పెషాలిటీ చికిత్సలు
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్

- మిగతా 8 లో..

# అభివృద్ధి,నిర్మాణ పనులు సకాలంలో చేసే బాధ్యత అధికారులదే

మొదటిపేజి తరువాయి

పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కాలువలు, డ్రైన్లు పూడికతీత పనులను కాలువలు కట్టేసి సమయానికి ప్రారంభించి,ఏప్రిల్,మే నెలాఖరు నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు జిల్లా సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలకు జిల్లాలోని శాసనసభ్యులను కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించాలని సూచించారు. పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఎంతో అనువైన పరిస్థితులు ఉన్నాయని, వీటిని ఏర్పాటుచేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు అవసరమైన వైద్య పరికరాలను కార్పొరేట్ సామజిక బాధ్యత కింద కార్పొరేట్ సంస్థలతో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం అందించిన రైతులకు రికార్డు సమయంలో 24 గంటలలోనే సొమ్మును రైతుల ఖాతాలకు జమ చేసారని, రైతులకు నిజమైన సంక్రాంతి కూటమి ప్రభుత్వంలోనే వచ్చిందని ధన్యవాదాలు తెలిపారు. శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ గతంలో కొల్లేరు ఆపరేషన్ సమయంలో జిరాయితీ భూములలో 14వేల ఎకరాలలో చెరువులను ధ్వంసం చేసారని వారికి పరిహారం అందించలేదన్నారు. ఏలూరు శాసనసభ్యులుబడేటిరాధాకృష్ణయ్య మాట్లాడుతూ శనివారపుపేట కాజ్ వేపై బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని క్యాజువాలిటీలో డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండడంలేదన్నారు. ఏలూరు మెడికల్ కాలేజీలో హాస్టల్ నిర్మాణానికి 1.5ఎకరాల స్థలం మంజూరు చేయడం జరిగిందని, నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కృష్ణా కెనాల్‌లో వ్యర్థాలతో కూడిన కలుషిత నీటిని ఏలూరు, దెందులూరు నియోజకవర్గాలకు త్రాగునీరుగా సరఫరా చేస్తున్నారని,దీనిని నివారించేందుకు దెందులూరు నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ అధీనంలోని నిరుపయోగంగా ఉన్న 350 ఎకరాల భూమి భూమిలో కృష్ణ కెనాల్ నీటిని కాలుష్యరహితంగా చేసే ప్రక్రియ చేపట్టాలని కోరారు. ఏలూరు నగరపాలక సంస్థ సమావేశాలలో దెందులూరు ఎమ్మెల్యేని కూడా ఆహ్వానించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కైకలూరు శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతం వరదల కారణంగా ముంపు ప్రమాదబారిన పడకుండా ఉప్పుటేరు వెడల్పు చేసే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. కొల్లేరు డ్రైనలలో తూడు, కిక్కిస, గుర్రపుడెక్క తొలగింపు పనులను ఏప్రిల్, మే నెలలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ కొల్లేరు 5వ కాంటూర్ పరిధిలో ప్రభుత్వ, జిరాయితీ భూములకు సరిహద్దులు నిర్ణయించాలన్నారు.చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలను రైతు సేవా కేంద్రాలుగా ప్రభుత్వం మార్పు చేసిందని, కానీ కొన్ని ప్రదేశాలలో ఇంకా వాటి పేర్లను మార్చలేదన్నారు. చింతలపూడి పిహెచ్‌సిలో అదనపు గదుల నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చారని,కానీ జిల్లా అధికారులు ఇంకా అనుమతులు మంజూరు చేయలేదని తెలియజేయగా, 24 గంటలలోగా అనుమతులను జారీ చేయాలనీ జిల్లా వైద్య శాఖాధికారి డా.మాలినిని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు కూటమి ప్రభుత్వంలోనే న్యాయం జరిగిందన్నారు. కానీ కుక్కునూరు, వేలేరుపాడు,పోలవరం మండలాల్లోని కొన్ని గ్రామాల్లో గత ప్రభుత్వ సమయంలో ఆర్అండ్ఆర్ ప్యాకెజీ అమలులో అర్హులను సక్రమంగా నమోదు చేయలేదన్నారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,ఎస్పీ కె.పి.ఎస్.కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న మంత్రి కొలుసు పార్ధ సారధి

**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు.పార్ధ సారధి జాతీయ రహదారి పై జరిగిన ప్రమాదంలో గాయపడిన మహిళను సమీపంలోని ఆసుపత్రికి పంపించి తన మానవత్వాన్నిచూపించారు. గురువారం ఏలూరులో జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం ముగించుకొని విజయవాడకు తిరిగి వెళ్తుండగా జాతీయ రహదారి పై కలపర్రు టోల్ ప్లాజా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కోడూరుపాడుకు చెందిన కె.శిరీష తీవ్రంగా గాయపడ్డారు. అదే సమయంలో జాతీయ రహదారి పై వెళుతున్న మంత్రి ప్రమాదాన్ని చూసి తన కాన్వాయిని ఆపి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. వెంటనే తన కాన్వాయి లోని మరో వాహనంలో ప్రమాదానికి గురిఅయిన శిరీషను సమీపంలోని పిన్నమనేని హాస్పటిల్‌కు తీసుకొని వెళ్ళి వైద్యం చేయించమని తన సిబ్బందిని ఆదేశించారు. పిన్నమనేని ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రమాదానికి గురి అయిన మహిళకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.ఈ ప్రమాదంలో శిరీష తల్లి కూడా స్వల్పంగా గాయపడ్డారు.ప్రమాదం పై మంత్రి స్పందించిన తీరుకు జాతీయ రహదారి పై ప్రయాణిస్తున్న పలువురు మెచ్చుకున్నారు.

# పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు

- కొల్లేరు ప్రజల స్థితిగతులు మెరుగునకు చర్యలు
- ప్రతీ నియోజకవర్గంలోనూ పారిశ్రామిక పార్కులు
- పరిశ్రమల ఏర్పాటుకు జిల్లాలో 1600 ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తింపు
- 'పేషంట్ ఫస్ట్' నినాదంతో ఏలూరు ఆసుపత్రి ప్రక్షాళనకు ప్రత్యేక చర్యలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రతిష్టాత్మకమైన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి భూములు అందించిన ప్రతీ నిర్వాసితునికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందేలా చూస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం జిల్లా సమీక్షా సమావేశం అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందేలా చూస్తామని, ఇందుకోసం , కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరంలలో గ్రామ సభలు ఏర్పాటుచేసి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించవలసిందిగా జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించామన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి సొమ్ము అందించిన నిర్వాసితులను వారికి మంజూరు చేసిన కాలనీలలోనికి తరలించేలా చర్యలు తీసుకోవాలని, నిర్వాసితులు నివసించేందుకు వీలుగా ఆర్ అండ్ ఆర్ కాలనీలలో త్రాగునీరు, విద్యుత్, రోడ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు వంటి మౌలిక సదుపాయాలు పూర్తిగా అందించేలా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాను వ్యవసాయకంగానే కాక పారిశ్రామికంగా కూడా అభివృద్ధి పథంలో నిలిపేలా ప్రతీ నియోజక వర్గంలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం అన్ని మండలాల్లో అందుబాటులో ఉన్న 1600 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి ల్యాండ్ బ్యాంకు ను ఏర్పాటుచేశామని, పారిశ్రామికాభివృద్ధికి మొదటి అడుగు వేశామన్నారు. పరిశ్రమలను నెలకొల్పే పారిశ్రామికవేత్తలకు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన అంశాలపై అవగాహన కలిగించి, పెట్టుబడిదారులు జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పేలా జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక టీం ను ఏర్పాటుచేసి, మార్చ్, 15వ తేదీలోగా విధివిధానాలు రూపొందింస్తామన్నారు.కొల్లేరులో 14 వేల ఎకరాల జిరాయితీ భూమిదారుల సమస్యలకు సంబంధించి సమగ్ర సమాచారంతో, కొల్లేరు సమస్యలపై బడ్జెట్ సమావేశాల సమయంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు, భవనాల శాఖల ద్వారా మంజూరైన పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలో గుంతల రోడ్లను ఈనెలాఖరులోగా మరమ్మత్తులు చేయాలనీ, పెండింగ్ నిర్మాణ పనులను మార్చి, 31 లోగా పూర్తిచేయాలని ఆదేశించామన్నారు. ఏలూరులోని జిల్లా సర్వజన ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించే అంశంపై ప్రజాప్రతినిధులందరూ ఏకాభిప్రాయంపై ఉన్నారని, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది కొరతలపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేషంట్ ఫస్ట్ నినాదంతో , ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వంలో మారుతున్న పల్లెసీమల రూపు రేఖలు

మొదటిపేజి తరువాయి

మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంగళ హారతులను ఇచ్చి నుదుటన కుంకుమ తిలకందిద్ది మంత్రి రామానాయుడుకి మహిళలు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ఇవ్వాలంటూ గత ప్రభుత్వ ఐదేళ్ల అరాచక పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లిపోయారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్య పవన్ కళ్యాణ్ చొరవతో తిరిగి పరిశ్రమలను, పారిశ్రామిక వేత్తలను తీసుకువచ్చి పరిశ్రమలు నెలకొల్పి యువతీ యువకులకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్,తహశీల్దారు వై.దుర్గాకిషోర్, యంపిడివో యన్.యన్.ఉమా మహేశ్వర రావు,డిఇలు కలవకోలను దుర్గా రామస్వామి,బి.వి.రమణ, పి.శ్రీనివాసరావు, రామాయణం త్రిమూర్తులు, ఈవోపీఆర్డీ టి.మూర్తిబాబు,సహాయక ఇంజనీరు వి.శ్యాంబాబు,యంపిపి చిట్టూరి కనకలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు నడపన గోవింద రాజులు నాయుడు, గ్రామ సర్పంచులు కందుల వెంకటేశ్వరరావు, గుమ్మాపు పెద్దిరాజు,పెనుమత్స పద్మ, నాయకులు కోడి విజయ భాస్కర్,మామిడిశెట్టి పెద్దిరాజు ,పెనుమత్స రామబద్రి రాజు,పాముల రజనీ కుమార్,మహమ్మద్ జానీ,చినమిల్లి గణపతిరావు,అందేకోట వీరభద్రం,టిడిపి, బిజెపి,జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాకు ప్రధాన మంత్రి అవార్డు

మొదటిపేజి తరువాయి

సంపూర్ణ మూల్యాంకనం చేసిన అనంతరం ఆయా రంగాల్లో జరిగిన అభివ్రుద్ధిని మధింపు చేసాక,ఏలూరు జిల్లాకు ఈ అవార్డును ప్రకటించారు. రాష్ట్ర విభజన కొత్తగా ఏర్పాటైన ఏలూరు జిల్లా మొదటి జిల్లా కలెక్టర్‌గా రెండేళ్లు సేవలందించిన ప్రసన్న వెంకటేష్ కృషి ఫలితంగా అరుదైన అవార్డు జిల్లాకు లభించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందింది. వారి సమయంలో జిల్లాలో పౌర సేవలు,ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్ళారు. సుస్థిర అభ్రుద్ధి లక్ష్యాలు అమలులో భాగంగా రక్త హీనత నివారణకు ప్రాధాన్యత ఇచ్చారు. సామాజిక బాధ్యత కార్యక్రమం క్రింద ఏజెన్సీ మండలాల్లో "అక్షజ" అనే కార్యక్రమాన్ని అమలు చేసి గర్భిణీ, బాలింతల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చారు. ఈ విధంగా జిల్లాలో సుపరి పాలన అందించడం ద్వారా దేశంలో ఉన్న 788 జిల్లాలో ఏలూరు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ విధంగా ఏలూరు జిల్లాకు ప్రధాన మంత్రి అవార్డు రావటానికి కారణమైన పూర్వపు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కృషినిపలువురు అభినందిస్తున్నారు.

# దశలవారీ ప్లాస్టిక్ నిర్మూలనకు చేయి చేయి కలుపుదాం

మొదటిపేజి తరువాయి

కొద్ది మొత్తంలోనే ప్లాస్టిక్‌ను నియంత్రించగలిగారన్నారు. ప్లాస్టిక్‌ను నిరోధించడంలో ఎవరో వస్తారనేది కాకుండా మన వంతుగా మనం ఏం చేయగలుగుతాం అని స్ఫూర్తినిచ్చే తొలి అడుగు ప్రతి ఒక్కరూ వేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తొలి దశలో క్యారీ బ్యాగ్ లు,టీ గ్లాసులు నిరోధానికి చర్యలు తీసుకుంటూ, అన్ని విధాల ప్లాస్టిక్ నియంత్రణకు దశలవారీ చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో రానున్న సోమవారం నుండి అమలుకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య ప్రాంతాల్లో గుడ్డ సంచులు,గాజు గ్లాసులు అమ్మకాలకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ నియంత్రణ అనేది మాటలు వరకే అనే ఆలోచన విడనాడి, వాస్తవ అమలులో భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహణకు అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 15వతేదీ వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

**– రహదారి నిబంధనలపై పూర్తి అవగాహన : కలెక్టర్ నాగరాణి**



**భీమవరం,మేజర్ న్యూస్:** రహదారి ప్రమాదాలను జీరో శాతంకు తగ్గించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు గురువారం ప్రారంభించారు. దీనికి సంబంధించిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు – 2025 గోడపత్రికలను, కరపత్రాలను, బ్యానర్లను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు చాలా ముఖ్యమైనవన్నారు. ప్రమాదాల వల్ల ఒక ప్రాణాన్ని పోగొట్టుకున్నా తిరిగిరాని పరిస్థితి ఉందని అన్నారు.ఈనెల 17వ తేదీన రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు, డ్రైవింగ్ స్కూల్ ఇన్స్ట్రక్టర్స్, రిటైర్డ్ ఏపీఎస్ఆర్టీసీ సిబ్బందిలతో వాలంటీర్లను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఈనెల 18వ తేదీన డ్రైవర్ లందరికీ ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించాలని, ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్, డ్రైవర్స్ అసోసియేషన్లను భాగస్వాములను చేయాలన్నారు. 19వ తేదీన రహదారుల భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, 20,21 తేదీల్లో జిల్లా రహదారుల భద్రత కమిటీ సమావేశం నిర్వహించి రహదారుల భద్రతపై సమీక్షించాలన్నారు. 22,23 తేదీలలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి వాకథాన్‌లు నిర్వహించడం, 24,25 తేదీల్లో విద్యాసంస్థల్లో పనిచేస్తున్న డ్రైవర్స్,హెల్పర్స్,సూపర్వైజర్స్, యాజమాన్యంతో కలిపి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 26వ రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలు, 27, 28తేదీలలో బైక్ ర్యాలీలు నిర్వహించడం లాంటి యాక్టివిటీలు చేపట్టాలన్నారు. 29, 30 తేదీల్లో హెల్మెట్ ధరించిన మహిళా ద్విచక్ర వాహనచోధకులతో ర్యాలీని, ఇలా వచ్చే నెల 15వ తేదీ వరకు రహదారి భద్రత మాసోత్సవాలలో పలు కార్యక్రమాలను నిర్వహించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు అధికారులంతా చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి టి.ఉమామహేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కే.ఎస్.ఎన్ ప్రసాద్,భీమవరం ఆర్టీసీ డిపో మేనేజర్ పి.ఎన్.వి.ఏం.సత్యనారాయణమూర్తి,ఏఎంవిఐలు ఎం.రవి కుమార్, సత్యనారాయణ, ఫణి తేజ, ఆర్ అండ్ బి డిఇలు కుమార్, ప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ గగారియా,తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి సజీవ దహనం

# : అనుమానాస్పద మృతి కేసు నమోదు





ఏలూరు, మేజర్‌న్యూస్: ఏలూరు దక్షిణ వీధిలో ఇంట్లో చెలరేగిన మంటల వలన ఒక యువకుడు సజీవ దహనం అయ్యాడు. స్థానిక పెద్ద దేవుడి గుడి సమీపంలో ఒకఇంట్లో అద్దెకు ఉంటున్న సచివాలయంలోని ఏఎన్ఎం సోదరుడు ఈ ఘటనలో మృతి చెందాడు.ఈ కేసును పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. సంక్రాంతి పండుగకు స్వగ్రామమైన అన్నవరం వెళ్లి అక్క తమ్ముడు బుధవారం ఏలూరు చేరుకున్నారు. గురువారం ఆమె విధుల్లోకి వెళుతూ గాఢ నిద్రలో తమ్ముడు ఉండడంతో ఇంటి బయట గడివే వేసి వెళ్ళింది. అనంతరం లోపల యువకుడు ఆహా కారాలు చేస్తూ బయటకు రాలేక సజీవ దహనం అయ్యాడు. అయితే అతను వేడి నీళ్ల స్నానానికి బకెట్లో హీటర్ పెట్టుకుని గాఢంగా నిద్రించినట్టు అతను సోదరి భావిస్తోంది. చివరకు బయటకు వచ్చే దారి లేక మంటల్లో చిక్కుకుని. జాన గంగాధర్ (30)అనే వ్యక్తి సజీవ దహనం అయ్యాడు.విద్యుత్ ఘాతంతో మంటలు వ్యాపించాయా లేక? ఆత్మహత్య చేసుకున్నాడా? మద్యం మత్తులో ఇలా జరిగిందా?అనే విషయంపై ఆరాతీస్తున్న ఏలూరు వన్‌టౌన్ పోలీసులు .ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేసిన ఫైర్ సిబ్బంది.

## నేడు కొమడవోలు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు డి4 సెక్షన్ పరిధిలో ఉన్న 33/11 కెవి కొమడవోలు సబ్ స్టేషన్ మరమ్మత్తుల చేయుటకు 17వ తేదీ శుక్రవారం ఉదయం 8.30 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.లవరకు కొమడవోలు,ఆటోనగర్,కొమడోలు రోడ్డు,సాయినగర్,హమాలీ కాలనీ ,దుర్గ గ్రాండ్ సిటీ,అందాలమ్మ తోట,రామనగర్,మరుతినగర్,మస్తాన్ మన్యం కాలనీ, నాగేంద్ర కాలనీ,శ్రీరాంనగర్ కాలనీ,శాస్త్రీకాలనీ,చెంచుల కాలనీ,ఇందిరమ్మ కాలనీ, పాలగూడెం, మాధవాపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.

## జిల్లా వ్యాప్తంగా అభయ మహిళా రక్షక దళ సభ్యుల గస్తీ చర్యలు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు గురువారం మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో మహిళా ఎస్సై కాంతి ప్రియ వారి సిబ్బంది కలిసి జిల్లా వ్యాప్తంగా అభయ మహిళా రక్షక దళ సభ్యులు బస్టాండ్లు రైల్వే స్టేషన్ అన్ని ముఖ్య ప్రాంతాలలో గస్తీలు నిర్వహించారు. బాలికలు, మహిళలు,వృద్ధుల రక్షణ కొరకు జిల్లా ఎస్పీ జిల్లాలో ఏర్పాటు చేసిన వాట్స్ అప్ నెంబర్ 95503 51100 గురించి అభయ మహిళా రక్షక దళ సభ్యులు ప్రజలకు వివరించారు. అభయ వాహనం ద్వారా వివిధ ప్రాంతాలలో సైబర్ నేరాల నివారణ కొరకు జాబు ఫ్రాడ్స్,లోన్ ఫ్రాడ్స్,ఏపీకే యాప్‌ల ద్వారా జరిగే మోసాల గురించి ప్రజలకు దృశ్య రూపంలో వివరించిన అభయ రక్షక మహిళా దళ సభ్యులు. సోషల్ మీడియా ద్వారా వెలువడే ముప్పులపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు పంపే లింకులు లేదా మెసేజ్‌లు ఓపెన్ చేయకూడదని సూచించారు. అత్యవసర సహాయం కొరకు టోల్‌ఫ్రీ నెంబర్ డయల్ 112 సేవల గురించి వివరించారు. ఎమర్జెన్సీ సమయాల్లో పోలీస్ సాయాన్ని ఎంత త్వరగా అందించగలమో వివరించారు. బాల్య వివాహాలు చేసేవారిపై తక్షణ చర్యలు తీసుకోవడం



కోసం 1098 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనవారు 1930 నంబర్ ద్వారా ఫిర్యాదు చేస్తే తక్షణ సహాయం అందుతుందని వివరించారు.

# నేడు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగి సెక్షన్ పరిధిలో గల 33/11 కేవీ పెదవేగి సబ్ స్టేషన్ ,33/11 కేవీ కవ్వగుంట సబ్ స్టేషన్‌లో మరమత్తులు కారణంగా 17వ తేదీ శుక్రవారం ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహం 2 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.ఎం.అంబేద్కర్ తెలిపారు. ఆయా పరిధిలో గల గ్రామాలైన పెదవేగి,గార్లమడుగు, సూర్యారావుపేట ,లక్ష్మీపురం,యం ఆర్‌సి కాలనీ,న్యాయంపల్లి, కవ్వగుంట ,ములక్కాయపాడు,గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందన్నారు.కనుక విద్యుత్ వినియోగదారులు, వ్యవసాయ రైతులు సహకరించ వలసిందిగా కోరారు.

## వృద్ధాశ్రమాలకు గ్లోబల్ సపోర్ట్ చే బియ్యం పంపిణీ

**– వృద్ధులకు నూతన వస్త్రాలు అందజేత**






**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ చెన్నాత్రికళ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా బియ్యం పంపిణీ కార్యక్రమం సంక్రాంతి పండుగల సందర్భంగా జరిగి ంది. జీవన్ సంధ్య వృద్ధాశ్రమం వారికి 200 కేజీల బియ్యం, సంక్రాంతి సందర్భంగా 64 మంది వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ జరిగింది. వృద్ధులు నూతన వస్త్రాలు ధరించి ఎంతో సంతోషంగా పండుగ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నిర్వహకులు కేశవ్ మాట్లాడుతూ ప్రతినెల త్రికళ బియ్యం,అలాగే పండుగలకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. అదే విధంగా లార్డ్ ఆఫ్ లైఫ్ చిల్డ్రన్ హోమ్ కి 150 కేజీలు,నిడదవోలు లెప్రసీ కాలనీ వారికి 300 కేజీలు కలిపి మొత్తం 650 కేజీల బియ్యం దాత వాణి ఆర్థిక సహకారంతో అం దించారు. ఈ కార్యక్రమం గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ట్రస్టీ చెన్నా జనార్దన్ రావు సారధ్యంలో జరిగింది. ఈ సందర్భంగా దాత వాణికి జనార్దన రావు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో దుర్గాప్రసాద్,నాగరాజుదొనకొండ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ అండ్ టి చైర్మన్ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

**– ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఎల్. అండ్ టి సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని ఏఐటి యుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారానికి 90 పని గంటలు ఉండాలంటూ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్య లు ఆయన అహంకారానికి నిదర్శ నం అని మండిపడ్డారు. కార్పొరేట్, మత శక్తుల కూటమిగా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వం కుట్రపూరితంగా పని గంటలను పెంచేందుకు ప్రయత్నాలు ప్రారంభించిందని విమర్శించారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లలో ప్రస్తుతం ఉన్న గరిష్ట పనివేళలను మార్చడానికి ప్రతిపాదిం చిందని ధ్వజమెత్తారు. కార్మికుల శ్రమను దోపిడీ చేయడానికి కార్పొరేట్ శక్తులు పోటీ పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఇన్ఫోసిస్ నారాయణమూర్తి కూడా ఇటువంటి వ్యాఖ్యలే చేశారని,అమానవీయమైన దోపిడీకి, లాభార్జన దాహానికి ఈ వ్యాఖ్యలు నిదర్శనం అని ధ్వజమెత్తారు. 8 గంటల పని హక్కును పోరాడి సాధించుకున్న కార్మికవర్గం మరో పోరాటానికి సిద్ధం అని హెచ్చరించారు.

# 15 వరకు జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలు

– హెల్మెట్ ధారణపై అవగాహన కార్యక్రమాలు ముమ్మరం చేయాలి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారణ సాధ్యమని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో "జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలు - 2025" గోడప్రతులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి, పోలీస్, పంచాయితీరాజ్, ఎన్ హెచ్ తదితర శాఖలు కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. మానవ తప్పిదాల వల్లే 75 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పరిమితికి మించివేగం, మద్యంసేవించి వాహనం నడపడం వల్ల సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే కార్యక్రమాలను ముమ్మరం చేయాలని సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నేపథ్యంలో ఏలూరు జిల్లాలో జనవరి 16 వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకు భద్రత పై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగు తోందన్నారు. ముఖ్యంగా వాహనాలు నడిపే వారికీ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఆటో డ్రైవర్లు కు ట్రాఫిక్ నియమావళి ,జాతీయ రహదారులు పై వాహనాలు నడిపే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టాలని



ఆదేశించారు. ముఖ్యంగా హెల్మెట్ ధారణ పై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను చేపట్టాలన్నారు. యువతకు, ఆటో డ్రైవర్లు కు, మహిళలకి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక రహదారుల భద్రత పై కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చైతన్యం కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఇన్ చార్జి ఉపరవాణా శాఖ అధికారి కెఎస్ఎంవి కృష్ణారావు మాట్లాడుతూ ఈఏడాది రహదారి భద్రత ప్రచారానికి సంబంధించి "శ్రద్ధవహించండి" అనే నినాదంతో జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలను జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిఎం బి.వాణి,మోటారు వాహనాల ఇన్స్పెక్టర్లు భీమారావు, జి. ప్రసాదరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు కుమారి ప్రజ్ఞ, జగధీష్, బద్దు, నరేంద్ర, నెహ్రూకుమార్, ట్రాఫిక్ ఎస్సై మధు,తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేత కొండేటి దంపతులకు ఆత్మీయ సత్కారం

**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్:** మండలంలోని వేముల దీవి గ్రామంలో గురువారం సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ కొండేటి రామకృష్ణారావు దంపతులను యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ దంపతులకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు,జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మైలా వసంతరావు లు అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు అంకితభావంతో పనిచేయటమే కాకుండా రెండుసార్లు ఎంపీపీగా పనిచేసి మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. గ్రామ సర్పంచిగా ఎక్కువ కాలం పని చేసి తీర ప్రాంత గ్రామాల అభివృద్ధికి పాటుపడ్డారని ప్రశంసించారు. యువత అంతా కలిసి ఈదంపతులను సత్కరించటం సంతోషించదగ్గ విషయమని



వారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, గ్రామ సర్పంచ్ ఒడుగు ఏసు, వైయస్ బాబులు, తదితరులు పాల్గొని మాట్లాడారు.

# హోరా హోరీగా జాతీయస్థాయి కబడ్డీ పోటీలు





**నర్సాపురం,మేజర్న్యూస్ :** గోగులమ్మ తల్లి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి జరుగుతున్న జాతీయస్థాయి కబడ్డీ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన మెన్ అండ్ మెన్ క్రీడాకారులు ఆటతీరుకు అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పంజాబ్, హర్యానా, జమ్ము కాశ్మీర్, ఉత్తర ప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా ఈనెల 14న ఈ పోటీలను ఆర్డిఓ దాసిరాజు, డీఎస్పీ శ్రీ వేద క్రీడాజ్యోతిని వెలిగించి, పావురాలను గాలిలోకి వదలి పోటీలను ప్రారంభించారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ అధ్యక్షతన జరిగిన సభలో ఆర్డీవో దాసిరాజు,డీఎస్పీ శ్రీ వేద మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ గత 30 ఏళ్లుగా జాతీయస్థాయిలో పోటీలు నిర్వహించటం ప్రశంసించదగ్గ విషయం అన్నారు. ఎన్ని ఒడిదురుకు వచ్చినప్పటికీ పోటీలు ఆపకుండా నిర్వహిస్తున్న కొత్తపల్లి సోదరుల కృషిని అభినందించారు. ఈ సభలో మాజీ మంత్రి కాపు కార్పొరేషన్ చైర్మన్ సుబ్బారాయుడు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా సాంప్రదాయాన్ని కాపాడాలని ఉద్దేశంతో ఈ పోటీలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గురువారం వివిధ రాష్ట్రాలమధ్య జరిగిన పోటీలు రసవత్తరంగా జరిగాయి.ప్రారంభ కార్యక్రమంలో తాసిల్దార్రాజరాజేశ్వరి,డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు, పోలిశెట్టి సూరిబాబు,నెక్కంటి సుబ్బారావు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## అలరించిన బిగ్ బాస్ విన్నర్ నిఖిల్



**కలిదిండి,మేజర్న్యూస్:** కలిదిండి మండలం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని గురవాయపాలెం గ్రామంలో బిగ్బాస్ విన్నర్ నిఖిల్ అలరించారు. కలిదిండి మండలం గురవాయపాలెం గ్రామంలోని సీనియర్ రిపోర్టర్ సివిఆర్ న్యూస్ శంకర్ కుమారుడు నిక్కు దినేష్ రాజు– ఈశ్వరి తేజ దంపతుల కుమారుడు జోషిత్ రాజ్ భోగి పళ్ళ ఫంక్షన్ వేడుకలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సీరియల్ హీరో,బిగ్బాస్ షో విన్నర్ నిఖిల్ తోటి నటులు పాల్గొని భోగి పళ్ళు అక్షింతలు వేసి బాలుని ఆశీస్సులందించారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని మోటార్ సెక్లిస్ట్ దుర్మరణం



**పాలకోడేరు,మేజర్ న్యూస్ :** పండుగ వేళ మృత్యువు లారీ రూపంలో కాటేసింది. కొమ్ము చిక్కాల గ్రామానికి చెందిన కుచ్చేర్లపాటి సోమరాజు (64)బుధవారం ఉదయం టీవీఎస్ మోపెడ్ పై భీమవరం వెళ్ళి పని చూసుకుని తిరిగి వస్తుండగా,విస్సాకోడేరు కనకదుర్గ గుడి వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న లారీ డ్రైవర్ అతి వేగంగా వచ్చి ఢీ కొనటంతో సోమరాజుకు రోడ్ పై పడిపోయి తలకు తీవ్ర గాయం అయి చేయి విరిగి పోయి,అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు.బావ గొట్టుముక్కల ప్రసాద రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాలకోడేరు ఎ ఎస్ఐ మోహనరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆస్తితగాదాల్లో ఘర్షణకు పాల్పడినవారిపై కేసు నమోదు

**ఇరగవరం,మేజర్న్యూస్ :** ఆస్తితగాదాల్లో ఘర్షణకు పాల్పడినవారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచ్చినట్లు ఇరగవరం సబ్ ఇన్స్పెక్టర్ జానా సతీష్ చెప్పారు. కంతేరుకు చెందిన సరేళ్ళ భీముడు,ఇప్పటట్లు గంగయ్యలు ఆస్తినిమిత్తం ఇరువులు ఘర్షణకు పాల్పడగా భీముడు, కుటుంబ సభ్యులకు గాయలవడంతో దీనికి కారణమైన గంగయ్య,బాలరాముడులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగాన్యాయమూర్తి 15 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్.ఐ చెప్పారు.

## మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ మహేష్ కుమార్



**ఏలూరు, మేజర్న్యూస్ :** ఇటీవల కన్నుమూసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చింతలపూడి మండలం, యర్రంపల్లి మాజీ సర్పంచి దివంగత పాకనాటి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం పరామర్శించారు. యర్రంపల్లిలోని ఇంటికి వెళ్లి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు. తెలుగుదేశం పార్టీ తరఫున అండగా ఉంటామని నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఎంపీ మహేష్ కుమార్ భరోసా ఇచ్చారు. సర్పంచి, ఎంపీటీసీ సభ్యుడిగా నాగేశ్వరరావు గ్రామాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఎంపీ కొనియాడారు. నాగేశ్వరరావు మృతి తెలుగుదేశంపార్టీకితీరనిలోటనిఎంపీమహేష్కుమార్ పేర్కొన్నారు.

# ఏలూరు జిల్లాలో ధాన్యం కొనుగోలు భేష్

**– రూ.734 కోట్ల విలువైన 3.59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**
**– జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన మంత్రి నాదెండ్ల మనోహర్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఖరీఫ్ ధాన్యం కొనుగోలు రాష్ట్రంలో మొదటిగా ఏలూరు జిల్లాలో ప్రారంభమై అదే దిశగా కొనుగోళ్లలో జిల్లా అధికారులు చూపిన చొరవను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అభినందించారు.

గురువారం ఏలూరు విచ్చేసిన రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహర్ ధాన్యం సేకరణపై మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో రూ. 733.91 కోట్ల విలువైన 49,022 మంది రైతుల నుంచి 3,58,924 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం భేషుగ్గా ఉందన్నారు. సంబంధిత రైతులకు సొమ్ముకూడా చెల్లింపు చేయడం అభినందనీయమన్నారు. పౌర సరఫరాల రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుండి 3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ధేశించినప్పటికీ దానికి మిన్నగా ధాన్యం కొనుగోలు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి లను మంత్రి అభినందించారు. ధాన్యం కొనుగోలు విషయంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి నేతృత్వంలో పౌర సరఫరాల అధి కారులు, ఇతర అధికారులు, సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేశారన్నారు. వీరందరిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేకంగా అభిందించారు. ఏలూరు జిల్లాలో సుమారు మరో 10 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందని అధికారులుతమ దృష్టికి తీసుకు వచ్చారని తప్పకుండా ప్రతిధాన్యం కూడా ప్రభుత్వం నుంచి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కూడా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డిలను అభినందించారు.

# ఇరిగేషన్ వ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్ ప్రభుత్వం

**– సాగునీరు అందించేందుకు**
**అధికారులు,సాగునీటి సంఘాలు కృషి**
**– ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ**




**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** గత ఐదేళ్లలో ఇరిగేషన్ వ్యవస్థను భ్రష్టు పట్టించిన మోహన్ రెడ్డి ప్రభుత్వామనీ దానిని నీటి సంఘాల ద్వారా ఇరిగేషన్ వ్యవస్థలో జలసత్వాలను నింపాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. గురువారం మార్టేరు శ్రీ వేణుగోపాల స్వామి ఆడిటోరియంలో నీటి సంఘాలు వాటర్ డిస్ట్రిబ్యూటర్ సంఘాల అభినందన సభ నిర్వహించారు. అభినందన సభను ఉద్దేశించి సత్యనారాయణ మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘాల ప్రతినిధులు సమన్వయంతో శివారు భూములకు ప్రణాళికాబద్ధంగా సాగునీరు అందించాలని కోరారు. రైతాంగ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. డ్రైనేజీ, కాలువల పూడికతీత పనులు, అవుట్లెట్ ఇన్ లెట్, పనులు అవసరాలను బట్టి సిద్ధం చేయాలని ఆదేశించారు.నూతనంగా ఎంపికైన పెనుమంట్ర వాటర్ డిస్ట్రిబ్యూటరీ సంఘం, సిద్ధాంతం వాటర్ డిస్ట్రి బ్యూటర్ సంఘం, కవిటం వాటర్ డిస్ట్రిబ్యూటర్ సంఘం పరిధిలోని నీటి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్లను ఆయన అభినందిం చారు. ఈ కార్యక్రమంలో మార్టేరు క్లస్టర్ ఇంచార్జ్ కర్రి అచ్యుతరామ రెడ్డి, ఆచంట మండలం పార్టీ అధ్యక్షులు కేత మీరయ్య పెనుగొండ మండలం పార్టీ అధ్యక్షులు వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్, మార్టేరు డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు జక్కంశెట్టి సత్యనారాయణ,పెనుమంట్ర డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి,సిద్ధాంతం డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు తమ్మినీడి రామకృష్ణ వరప్రసాద్, ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, క్లస్టర్స్ ఇంచార్జ్ గణపతినీడి రామమోహన్ (రాంబాబు), పోడూరు మండల క్లస్టర్ ఇన్చార్జ్ రుద్రరాజు రమేష్ బాబు, జనసేన నాయకులు షేక్ మహమ్మద్ అలీ,మార్టేరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోనాల శ్రీనివాసరెడ్డి,నెగ్గిపూడి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చీర్ల బాలాజీ రెడ్డి మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత పిఎం ఇంటర్ షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** రానున్న ఐదేళ్లలో సుమారు కోటి మందికిపైగా యువతకు 'పిఎం ఇంటర్ షిప్' పేరిట అవకాశం కలగనున్నదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, టాప్-500 కంపెనీల్లో ఈ పథకం ద్వారా యువతకు అవకాశాలు కలగనున్నాయన్నారు. జనవరి 14 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని, ఈ నెల 21వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. టాప్-500కంపెనీల్లో ఇంటర్ షిప్ కు అవకాశం కల్పించడం జరుగుతుందని, ఈ ప్రోగ్రాంకు ఎంపికైన వారికి నెలకు రూ.5 వేలు చొప్పున ఏడాదికి రూ.60 వేల ఉపకార వేతనం లభిస్తుందని, అంతేకాకుండా ఏదైనా కంపెనీలో చేరే ముందు అందజేసే రూ.6 వేలు (వన్ టైం గ్రాంట్) కూడా యువతకు అందుతుందన్నారు. పీఎం ఇంటర్ షిప్‌లో చేరే వారికి వ్యక్తిగత బీమా కూడా ఉంటుందని,పి.ఎం జీవన్ జ్యోతి బీమా యోజన,పి.ఎం సురక్షా బీమా యోజన వంటి కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల ద్వారా ఇన్సూరెన్స్ కల్పిస్తారని, దీనికి కావాల్సిన ప్రీమియం సొమ్మును ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు.

ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు https://pminternship.mca.gov.in/login అనే వెబ్ సైట్ నందు లాగిన్ అయ్యి రిజిస్టర్ అవ్వాలన్నారు. ఈ స్కీంలో భాగస్వామ్యమయ్యే కంపెనీలు ఏడాది పాటు ఇంటర్ షిప్ అందిస్తాయని, గడువు సగం కాలం క్లాసులో, మిగతా సగం వాస్తవ ఉద్యోగ వాతావరణంలో అభ్యర్థులు గడపాల్సి ఉంటుందని తెలిపారు. 21-24 మధ్య వయస్సున్న యువత అర్హులన్నారు. ఎస్ ఎస్ సి పాసైన అభ్యర్థులతో పాటు పాలిటెక్నిక్, ఐటీఐ, బిఇ, బీఎస్సీ, బీఫార్మసీ, బీబీఏ వంటి డిగ్రీ ఉన్న వారెవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9988853335, 8712655686 సెల్ నంబర్ల నందు సంప్రదించాలన్నారు.

## సంస్కృతిని కాపాడే పోటీలు నిర్వహించటం అభినందనీయం : ఎస్ఐ ముత్యాలరావు



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** సంక్రాంతి యువజన ఉత్సవాలు పేరుతో మహిళలకు ముగ్గులు, పిల్లలు ఆటల పోటీలు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ, సిఐటియు ప్రజా సంఘాలు చేస్తున్న కృషి అభినందన నియమని పట్టణ ఎస్ఐ ముత్యాల రావు అన్నారు. గురువారం 29వ వార్డులో మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో విజేతలకు బహుమతులు ఎస్సై ముత్యాలరావు చేతుల మీదుగా అందజే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ సందర్భంగా యువతి యువకులు చెడు అలవాట్లు వైపు వెళ్ళకుండా పట్టణ స్థాయిలో గ్రామస్థాయిలో, వార్డు స్థాయిలో డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ సిఐటియు సంఘాలు నిర్వహిస్తున్న సంక్రాంతి యువజన ఉత్సవాలు పేరుతో ఆటల పోటీలు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఇట్లాంటి మంచి కార్యక్రమాలకు తాను వ్యక్తిగతంగా కూడా తోడ్పాటును అందిస్తానన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో ప్రావీణ సాధించాలన్నారు.క్రీడల ద్వారా మానసిక శారీరక అభివృద్ధి పొందుతారని అన్నారు. మంచి కార్యక్రమంలో ఆయన భాగస్వామ్యం అయినందుకు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు,స్థానిక యువకులు జి వెంకట్రావు,జి ఏడుకొండలు,అంజిబాబు, కే ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద గోపురంలో గోపూజ



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు గోపూజను నిర్వహించారు, సంక్రాంతి సందర్భంగా గోవులను అలంకరించి కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాస్ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది సిబ్బంది పాల్గొన్నారు,

## నేడు ధర్మాజిగూడెం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలుపుదల

**లింగపాలెం,మేజర్‌న్యూస్:** 33/11 కెవి ధర్మాజిగూడెం సబ్ – స్టేషన్ పరిధిలో, సబ్ – స్టేషన్ నుండి 11 కెవి ఇండస్ట్రియల్ అండ్ ధర్మాజిగూడెం హెడ్ క్వార్టర్ ఫీడర్ చెట్లు కొమ్మలు నరుకుట ,కరెంట్ మరమత్తుల పని కొరకు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు కరెంట్ నిలుపుదల జరుగును. కావున కతమారెడ్డి పల్లి,ధర్మాజిగూడెం,ఇండస్ట్రియల్ సర్వీసెస్ మాత్రమే కరెంటు నిలుపుదల జరుగును. కావున గ్రామ ప్రజలు అందరు ఈ కరెంటు కోతను అనుసరించి కరెంటు డిపార్టుమెంటు వారికి సహకరించగలరు.

## నేడు విజయరాయి సెక్షన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**పెదవేగి,మేజర్‌న్యూస్:** పెదవేగి మండలం విజయరాయి సెక్షన్ నందు 17వ తేదీ శుక్రవారం 33/11కెవి రాయుడుపాలెం కొత్త స్తంభలు వేయు నిమిత్తం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగును. కావున రాయుడుపాలెం సబ్ స్టేషన్ పరిధిలోని రాయుడుపాలెం, కొండలరావుపాలెం, రాట్నాలకుంట, లెల్లగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును. కనుక వినియోగ దారులు గమనించి సహకరించవలసిందిగా కోరుచున్నాము.

# ఏలూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ





**– రోగులకు సేవలుతోపాటు స్పెషాలిటీ చికిత్సలు**
**– రాష్ట్ర పౌర సరఫరాల శాఖ,**
**జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో,టీం స్పిరిట్‌తో పనిచేసి పేదలకు వైద్యసేవలు అందించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ,జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని నిర్వహించే డిఆర్సి సమావేశానికి హాజరయ్యే ముందు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి , జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖీలో భాగంగా రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులను కలిసి ఆరా తీశారు. ఎముకల విభాగంలో ఎముకలకు సంబంధించిన చికిత్స నిమిత్తం వచ్చిన వ్యక్తితో మంత్రి మాట్లాడుతూ ఉదయం ఆసుపత్రికి ఎన్నిగంటలకు వచ్చారని మంత్రి అడుగగా 9 గంటలకు వచ్చానాని మంత్రికి తెలిపారు. తొమ్మిది గంటలకు వచ్చిన రోగులను ఇంతవరకు చూడకపోవడంపై మంత్రి డాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి రోగులకు సేవలు అందించాలని తెలిపారు. అదే విధంగా ఓపి కి సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకొని రోజువారీ ఓపిలు ఎంత వచ్చేది, వాటికి సంబంధించిన కంప్యూటర్ లో నమోదు చేసిన నివేదికను మంత్రి పరిశీలించారు. బ్లడ్ బ్యాంక్ ను పరిశీలించి బోర్డులో వివరించిన వివరాలు తప్పుగా ఉండడం గమనించి సంబంధిత సెంటర్ ఇన్‌ఛార్జిని మంత్రి నిలదీశారు. డ్రైయినేజీ, సిసి రోడ్లు, పంపు లీకేజి లకు సంబంధించి ఫిబ్రవరి 28వ తేదీలోగా డ్రైయిన్‌లు,సిసి రోడ్లు,పూర్తిచెయ్యాలని వైద్య విధాన పరిషత్ ఇఇని మంత్రి ఆదేశించారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు. కంటి విభాగాన్ని, ఐసియు, అభా రిజిస్టర్‌ని మంత్రి తనిఖీ చేశారు. ఐసిలో వైద్య సేవలు పొందుతున్న రోగులను పరామర్శించి వారియొక్క ఆరోగ్య స్థితిగతులను, వైద్య సేవలను గురించి ఐసియు లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ల వివరాలను అఢిగి తెలుసుకున్నారు. శ్యామ్ అనే వ్యక్తి మంత్రిని కలిసి తన భార్యా అంగవైకల్యంతో మంచానపడి జీవిస్తుందని 6 వేల రూపాయలు దివ్యాంగుల పెన్షన్ పొందుతున్నామని,దీని స్థానంలో 15వేలు రూపాయలు పించను మంజూరు చేయించమని మంత్రిని కోరగా మంత్రి ఆమెకు సంబంధించిన అర్జీని తీసుకొని విచారణ చేయిస్థామని తెలిపారు. ఆసుపత్రి తనిఖీ అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు జనరల్ ఆసుపత్రికి వైద్య సేవలు అందించడంలో మంచి పేరువుందని, జిల్లాలు విడుపోయినతర్వాత ఏలూరు జిల్లాలో జనరల్ ఆసుపత్రి ఉండటం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. 600 పడకలు గల ఈ ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సిగ్ సిబ్బంది సమన్వయంతో టీం స్పిరిట్‌తో రోగులకు వైద్య సేలవలు అందించలో సమాయత్తం చేయడానికి కృషిచేస్తాని తెలిపారు. ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సింగ్ డిపార్ట్ పెంట్ వారీగా ఖాళీలు ఉన్నాయని, పేషెంట్ తరపున వీల్‌చైర్స్,పరికరాలు, యంత్రాలు, తర్వాత డిఆర్ సిలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆధ్వర్యంలో శాసన సభ్యులతో ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలను తీసుకోవడానికి కృషిచేస్తామని చెప్పారు. గుండెకు సంబంధించిన వైద్యులు ఈ ఆసుపత్రికి అవసరమని పార్లమెంట్ సభ్యులు, దాతల సహాయాన్ని కోరతామని,అలాగే రాబోయే రోజుల్లో అన్ని ప్రాథమిక వైద్య సేవలుతోపాటు స్పెషాలిటీ చికిత్స ఉండేలాగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తనిఖీలో మంత్రి వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. యం. ఏస్. రాజు,ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు,పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు మాజీ శాసన సభ్యులు గన్ని వీరాంజనేయులు, ఘంటా మురళి ,ఆసుపత్రి డాక్టర్లు, నర్సులు, సిబ్బంది,తదితరులు ఉన్నారు.

# నేడు రంగాపురం సెక్షన్ నందు విద్యుత్ కోత

**లింగపాలెం,మేజర్‌న్యూస్:** లింగపాలెం మండలం రంగాపురం సెక్షన్ నందు 17వ తేదీ శుక్రవారం విద్యుత్ ఉపకేంద్రం నందు మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నాం ఒంటిగంట వరకు విద్యుత్ నిలిపివేయబడును. కావున రంగాపురం సెక్షన్ పరిధిలోని రంగాపురం ,ములగలంపాడు, కొత్తపల్లి, ముడిచెర్ల,కే గోకవరం,గణపవారిగూడెం,అన్న పనేని వారి గూడెం ,పుప్పాల వారి గూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును. కావున వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా కోరుచున్నాము.

# తల్లిదండ్రులు,వృద్ధుల పోషణ,2007చట్టాన్ని అమలకు కృషి చేయాలి





ఇరగవరం,మేజర్ న్యూస్ : తల్లిదండ్రులు,వృద్ధుల పోషణ,2007చట్టాన్ని అమలకు కృషి చేయాలని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సజ్జాపురం యూనిట్ అధ్యక్షులు ఈదర ప్రసాదరావు రెవిన్యూ, పోలీస్ అధికారులను కోరారు. గురువారం మండల కేంద్రమైన ఇరగవరంలో ఏర్పాటు చేసిన యోవృద్ధుల సహాయ కార్యక్రమ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. 70సంవత్సరములు దాటిన వృద్ధులు ఆయుష్మాన్ భవ పథకంలో నమోదు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి కోటికలపూడి చిట్టీ వెంకయ్య మాట్లాడుతూ ఇటీవల సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన తీర్పు హర్షనీయమన్నారు. తల్లిదండ్రులు వద్ద ఉన్న ఆస్తులు తీసుకుని వారి పోషణ నిర్లక్యం వహిస్తే ఆ గిఫ్ట్ డీడ్ రద్దుచేసుకునే వెసులుబాటు చట్టాన్ని తీసుకురావడం వలన పిల్లల వల్ల ఇబ్బందులు ఎదురుకునే ఎందరోకో వరంలాంటిదన్నారు.

ఈ చట్టం అమలుకు సంబంధిత అధికారులు కృషిచేయాలని కోరారు అనంతరం అర్హులైన 80మంది వయో వృద్ధులకు దుప్పట్లు పంపిణి చేసారు. కార్యక్రమంలో డి. బాపిరెడ్డి,అప్పలరాజు,ఆరేటి రామారావు, వేంద్ర అప్పారావు,సి హెచ్ సాదు,టీ. యస్. బీ. సన్యాసిరావు, పొన్న రామకృష్ణ, యలమర్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సమీప్టి కృషితో జిల్లాను అభివృద్ధి పధంలో తీసుకు వెళ్దాం

**– రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి ,నాదెండ్ల మనోహర్**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 సాధించే దిశగా పయనిస్తోందని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి, జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రులు కలెక్టరేట్‌లో కలుసుకుని కరచాలనం చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాభివృద్ధి కోసం ఎంతో శ్రమిస్తున్నార న్నారు. సమీప్టి కృషితో అభివృద్ధి పథంలో ఏలూరు జిల్లాను అన్నిరంగాల్లో ముందుంచేందుకు తాము శాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. రైతాంగానికి మేలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. దీనిలో భాగంగా ఏలూరు జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు చేయడంలో ముందంజలో ఉందని, పారిశ్రామికరంగ అభివృద్ధికూడా సమిష్టి కృషి చేస్తామన్నారు.

# చెరుకూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు సత్కారాలు

**– మాజీ మంత్రి కొత్తపల్లి,చైర్ పర్శన్ శ్రీ వెంకటరమణకు అభినందనలు**







**నరసాపురం,మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా అహర్నిశలు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములుగా ఉంటూ పారిశుధ్యాన్ని కాపాడుతున్న కార్మికులకు చెరుకూరి లక్ష్మణరావు, సరోజినీ దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్కారాలు చేశారు. స్థానిక మున్సిపల్ ఓపెన్ థియేటర్లో జరిగిన ఈ కార్యక్రమానికి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్,కడపఎస్పీ విద్యాసాగర్ నాయుడు, మున్సి పల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అతిధులుగా పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ చెరుకూరి లక్ష్మణరావు నర్సాపురం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, పట్టణ ప్రజలకు తాగునీరు అందించేందుకు తమ భూమిని చెరువు ఏర్పాటుకు ఇచ్చారని, అనేక రకాలుగా పట్టణ అభివృద్ధికి సహకారం అందించారని అన్నారు. వారి కుమారుడు రంగనాథ్ తల్లిదండ్రుల జ్ఞాపకార్ధం ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. జన్మభూమి నరసాపురంలో ఎంతోమందికి, ఎన్నో రకాలుగా సేవలుఅందిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం 150 మంది పారిశుద్ధ్య కార్మికులను సత్కరించి, దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ వచ్చే ఏడాది నుండి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామన్నారు. కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య, కౌన్సిలర్ కోటిపల్లి సురేష్, ట్రస్ట్ సభ్యులు శ్రీలక్ష్మి, సౌమ్య, భవ్య, ఆదిత్య రావు తదితరులు పాల్గొన్నారు.